# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 33 పేజీలు - 6 శుక్రవారం 27 డిసెంబర్ 2024


## ఎమ్మెల్యేపై కోడిగుడ్లతో దాడి

**తొలిఅక్షరం/బెంగళూరు, డిసెంబర్ 26 :**

కర్ణాటక మాజీ మంత్రి, రాజరాజేశ్వరి నగర్ ఎమ్మెల్యే, బీజేపీ నేత మునిరత్న నాయుడిపై కొందరూ గుర్తు తెలియని వ్యక్తులు కోడిగుడ్లతో దాడి చేశారు. అత్యాచారం కేసులో అరెస్ట్ అయ్యి మునిరత్న బెయిల్ మీద బయటకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే నేడు వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా.. లక్ష్మీనగర్‌లో నిర్వహించిన వేడుకలో మునిరత్న పాల్గొన్నారు. ఈ వేడుక అనంతరం మునిరత్నం తిరిగి వెళుతుండగా.. కొందరు వ్యక్తులు అతడిపై గుడ్లతో దాడి చేశారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు వైరల్‌గా మారాయి. మరోవైపు ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మునిరత్న స్పందిస్తూ.. కర్నాటక డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ అతని తమ్ముడు నన్ను చంపడానికి కుట్ర పన్నారని ఆరోపించాడు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 26:** భారతదేశ మాజీ ప్రధానమంత్రి డా.మన్మోహన్ సింగ్ తీవ్ర అస్వస్థతతో ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు.గొప్ప మేధావి, ఆర్థిక - విద్యావేత్త, నిడారంబరమైన జీవితం.15వ ప్ర ధాని డా.మన్మోహన్ సింగ్ భారత దేశానికి 17వ ప్రధాన మం త్రి.భారత జాతీయ కాంగ్రెస్ సభ్యుడైన మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా 2004 మే 22లో బాధ్యతలు స్వీకరించి 201 4 మే 26 వరకు సేవలు అందించారు.1962లో ఆక్స్‌ఫర్డ్ విశ్వ విద్యా లయము నుండి డాక్టరేట్ పూర్తి చేశారు.1932 సెప్టెం బరు 26 (వయసు 92)పంజాబ్ (ఇప్పటి చక్వాల్, పాకిస్తాన్)లో జననం దేశంలో యూనిక్ ఆధార్, ఉపాధి హామీ పథకం, ఆర్ టిఐ రూ పకల్పన.ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేశారు.1958లో గురుషరణ్ కౌర్తో వివాహమాడిన డా.సింహకు ముగ్గురు కుమా ర్తెలు.వాళ్ళు ముగ్గురూ మతాంతర వివాహాలే చేసుకోవడం విశేషం.

# మనమంతా కలసి పనిచేద్దాం రండి..

- తెలంగాణ అభివృద్దిలో మీరూ భాగస్వాములు కండి
- మీపై సామాజిక బాధ్యత ఉందని గుర్తించండి
- డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి
- చిత్రపరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- సినీ ప్రముఖులతో భేటీలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- ప్రభుత్వంతో కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్ రాజు



**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్26:** కలసి పనిచేద్దాం రండి..తెలంగాణ అభివృద్దిలో మీరూ భాగస్వాములు కండి అని సిఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారులకు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన వివరాలు 2లో



## చిల్డ్రన్స్ డేను మార్చాల్సిందే

- వీర బాల దివస్‌ను చిల్డ్రన్స్‌డేగా గుర్తించాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్26:** చిల్డ్రన్స్ డేను మార్చాల్సిందేనని, వీర బాల దివస్‌ను చిల్డ్రన్స్‌డేగా గుర్తించాలని, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి భారతీయ సాహసయోధులైన సాహిబ్‌జాదా జొరావర్ సింగ్, సాహిబ్‌జాదా ఫతే సింగ్‌లకు ఘన నివాళులర్పించి, వారి త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎన్.రాంచందర్ రావు, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 1500 ఏండ్ల క్రితం భారతీయత కోసం, ధర్మం కోసం పదవ సిక్కు గురువు శ్రీ గురు గోవింద్ సింగ్ కుమారులైన.. బాబా వివరాలు 2లో

## బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు



**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్26:** బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు సమయంలో దురుసుగా ప్రవర్తించారంటూ ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. ఈనేపథ్యంలో గురువారం ఉదయం నోటీసులు ఇచ్చేందుకు మారేడ్‌పల్లిలోని ఆయన నివాసానికి టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న శ్రీనివాస్ నివాసానికి చేరుకున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని మాసబ్‌ట్యాంక్ పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేస్తున్నదని విమర్శించారు. ప్రశ్నించిన వారిని కాంగ్రెస్ సర్కార్ వేధిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 14 ఏండ్లపాటు ఉద్యమంలో పాల్గొన్నానని, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేశానని చెప్పారు. తెల్లవారుజామున వచ్చి ఇంటి డోర్లు కొట్టడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు పెడుతున్నదని మండిపడ్డారు. ఎన్నికేసులు పెట్టినా, ఎంత నిర్బంధం విధించినా ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు.



## మహారాష్ట్రలో ఓటర్ల జాబితా కుట్ర

- బిజెపి గెలుపు వెనక సిఇసి ఉంది
- బెళగావి సదస్సులో రాహుల్ ఆరోపణలు

**తొలిఅక్షరం/బెంగళూరు,డిసెంబర్ 26:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బెళగావిలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో రాహుల్ మాట్లాడారు. ఓటర్ల జాబితాలో కుట్ర జరిగిందని ఆరోపించారు. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత మహారాష్ట్రలోని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 72 లక్షల మంది కొత్త ఓటర్లు చేరారని తెలిపారు. ఆ నియోజకవర్గాల్లో 102 స్థానాలను బీజేపీ గెలుచుకుందని వెల్లడించారు. వివరాలు 2లో

## అటకెక్కిన ఆరు గ్యారంటీలు : కేటీఆర్

**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్26:** ఆరు గ్యారంటీలు ప్రకటించి గద్దెనెక్కిన సీఎం రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలను కూడా అటకెక్కించారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పనిచేసిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అక్రమంగా అరెస్టుచేయడం దుర్మార్గమైన చర్య అని కేటీఆర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో దళిత, బహుజన వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ తరఫున ప్రశ్నిస్తున్నందుకే ఎర్రోళ్లపై కక్షగట్టి అక్రమ కేసులతో వేధించాలని చూస్తున్నారు. కనీసం నోటీసు కూడా ఇవ్వకుండా తెల్లవారుజామున ఎర్రోళ్ల ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను భయభ్రాంతులకు గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇందిరమ్మ రాజ్యంలో ఆరు గ్యారెంటీలను అటకెక్కించి, ఏడో గ్యారెంటీగా ఎమర్జెన్సీని ముఖ్యమంత్రి అమలుచేస్తున్నారు. ప్రజల్లో వెల్లువెత్తుతున్న వ్యతిరేకతను తట్టుకోలేక.. నిర్బంధం, అణచివేతతో బీఆర్ఎస్ గొంతునొక్కే



విఫల యత్నం చేస్తున్నారు. రోజురోజుకూ పెరిగిపోతున్న నేరాల నియంత్రణలో పూర్తిగా చేతిలెత్తేసి, ప్రధాన ప్రతిపక్షాన్ని ఎలా నియంత్రించాలనే దానిపైనే సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అక్రమంగా అరెస్టుచేసిన ఎర్రోళ్ళ శ్రీనివాస్ ను వెంటనే విడుదల చేయాలి. తప్పుడు కేసులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలని చూసే విష సంస్కృతికి చరమగీతం పాడాలి. బీఆర్ఎస్ పార్టీకి కేసులు కొత్తకాదు, అరెస్టులు అంత కన్నా కాదు.. ఆత్మగౌరవ పోరాటాలతో సాధించుకున్న తెలంగాణలో ఇలాంటి బెదిరింపు చర్యలకు భయపడే వారెవరూ లేరంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## అక్రమ అరెస్టులతో రేవంత్‌రెడ్డి పాలన

- రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి భంగం : హరీశ్‌రావు



**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్26:** సీఎంగా రేవంత్‌రెడ్డి అయిన తరువాత నుంచి అక్రమ అరెస్టులు పెరిగాయని, అక్రమ అరెస్టులతో ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నాడని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టును సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఉదయాన్నే పోలీసులు ఇంటి వద్దకు వచ్చి అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు కనీస సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు లేకుండా అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామికమన్నారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా.. పోలీస్ రాజ్యమా? అంటూ ఎక్స్ వేదికగా ఫైర్ అయ్యారు. అడిగితే అరెస్టులు.. ప్రశ్నిస్తే కేసులు.. నిలదీస్తే బెదిరింపులు అంటూ విరుచుకుపడ్డారు. ప్రజాస్వామ్య పాలన అని డబ్బా కొడుతూ, రాక్షస పాలన కొనసాగిస్తున్నారన్నారు. సెలవు రోజుల్లో కావాలని బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేస్తూ సీఎం నియంతలా వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. హోం మంత్రిగా శాంతి భద్రతల నిర్వహణలో విఫలమైన రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించడంపైనే దృష్టి పెట్టారన్నారు. ఈ పైశాచిక ఆనందం ఎక్కువ కాలం నిలవదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మీ పిట్ట బెదిరింపులు, అక్రమ కేసులకు భయపడే వారు మేము కాదని గుర్తుంచుకోండి. తెలంగాణ సమాజమే మీకు తగిన బుద్ధి చెబుతుందని హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

## న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి తప్పనిసరి

- విశాఖ పోలీస్ కమిషనర్ ఆదేశాలు జారీ

**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్26:** ప్రపంచం మొత్తం 2024కి గుడ్‌బై చెప్పి.. 2025కి ఆహ్వానం పలికేందుకు సిద్ధం అవుతోంది.. అయితే, న్యూ ఇయర్ వేడుకలు జరిగే సమయంలో.. ఆయా సిటీల్లో ఎక్కడిక్కడ పోలీసులు పలు ఆంక్షలు విధిస్తున్నారు. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రి సమయంలో ఆంక్షలు పెడుతున్నారు. న్యూ ఇయర్ వేడుకల కోసం ప్రత్యేకంగా గైడ్‌లైన్స్ రూపొందిస్తున్నారు.. ఇక, న్యూ ఇయర్ వేడుకలకు సాగర నగరం వైజాగ్ ముస్తాబవుతుండగా.. న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించి పోలీస్ కమిషనర్ గైడ్‌లైన్స్ విడుదల చేశారు .. ఇవెంట్స్ నిర్వహించాలనుకునే వారి నుండి దరఖాస్తులకు ఆహ్వానించారు.. అయితే, అనుమతి లేకుండా ఈవెంట్స్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు హోటల్స్, క్లబ్‌లు, పబ్‌ల నిర్వహణలు అర్ధరాత్రి 1 గంట వరకు మూసేయాలని ఆదేశాలు జారీ చేశారు విశాఖ పోలీస్ కమిషనర్.. ఇక, ఈవెంట్స్ నిర్వహించే వారు.. ఎంట్రీతో పాటు.. ఎగ్జిట్ పాయింట్స్ లో సీసీ కెమెరాలు కచ్చితంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.. మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వాడితే నిర్వాహకులపై కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.. ఇక, నోవోటేల్ హోటల్ జంక్షన్, ఆర్‌కె బీచ్ , భీమిలి, గాజువాక, పెందుర్తి పరిసరాల్లో 'షీ-టీమ్స్' లను ఏర్పాటు చేయనున్నారు.. మద్యం తాగి వాహనం నడిపితే రూ. 10,000 జరిమానా లేదా 6 నెలల జైలుశిక్ష తప్పదని.. డ్రైవింగ్ లైసెన్స్ 3 నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు లేదా శాశ్వతంగా సస్పెండ్ చేయబడుతుందని కమిషనర్ ఆఫ్ పోలీస్ శంఖబ్రత బాగ్చి పేర్కొన్నారు.



# చిల్డ్రన్స్ డేను మార్చాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

జోరావర్ సింగ్, బాబా ఫతే సింగ్ బలిదానమయ్యారని తెలిపారు. డిసెంబర్ 26ను వీర్ బాల్ దివస్‌గా గుర్తించడం వారి త్యాగానికి, ధైర్యానికి ఘన నివాళి అని అన్నారు. భారతీయ జనతా పార్టీ తరఫున, తెలంగాణ ప్రజల తరఫున ఆ వీరపుత్రులకు ఘన నివాళులర్పిస్తున్నామని కిషన్ రెడ్డి తెలిపారు. వారిద్దరు సిక్కుల పథానికి, ధర్మానికి అంకితమై తమ ప్రాణాలను అర్పించి చిన్న వయసులోనే అమరులైన వీరులు అని కొనియాడారు. మన దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 14న బాలల దినోత్సవం జరుపుకుంటాం.. అదేవిధంగా డిసెంబరు 26న వీర్ బాల్ దివస్ వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు. ప్రధానమంత్రి మోడీ వీర్ బాల్ దివస్‌ను యావత్ భారతదేశానికి స్ఫూర్తిదాయకంగా నిర్వహించాలని పిలుపునిచ్చారని పేర్కొన్నారు. డిసెంబరు 2022లో సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో వీర్ బాల్ దివస్ కార్యక్రమాలు మొదటి సారిగా నిర్వహించబడ్డాయని కేంద్రమంత్రి తెలిపారు. సాహిబ్‌జాదా జోరావర్ సింగ్, సాహిబ్‌జాదా ఫతే సింగ్‌ల ధైర్యం, త్యాగాలకు నివాళి అర్పించడం జరిగిందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. నవంబర్ 14 బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం.. ఆ రోజుకు బాలల దినోత్సవం జరుపుకోవడానికి సంబంధం లేదని అభిప్రాయపడ్డారు. మార్చాల్సిన అవసరం ఉంది.. డిసెంబర్ 26 చిల్డ్రన్ డే జరుపుకోవడానికి సరైన రోజని కిషన్ రెడ్డి వెల్లడించారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్26:** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర ధ్రిగ్భాంతి వ్యక్తం చేశారు. 15 వ లోక్ సభ లో ఆయన ప్రధాని గా నేను లోక్ సభ సభ్యుడిగా ఉన్నప్పుడు ఆయన తో కలిసి అనేక సమావేశాల్లో పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు. మన్మోహన్ సింగ్ గొప్ప రాజనీతిజ్ఞుడు భారత ఆర్థిక వ్యవస్థలు నిలదొక్కుకోవడానికి ఆయన ఎన్నో సంస్కరణలు చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. 2004 – 14 మధ్య దేశ ప్రధాని గా ఆయన ఎన్నో సేవలు చేశారని ఉపాధి హామీ , సమాచార హక్కు చట్టం తదితర చట్టాలు తెచ్చి దేశ రూపురేఖలు మార్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు. 10 సంవత్సరాలు ప్రధాని గా చేసిన అత్యంత నిరడంబరుడుగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ సింగ్ పాత్ర మరవలేనిది అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మరణం పట్ల తీవ్ర ధ్రిగ్భాంతి వ్యక్తం చేస్తూ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు .వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాక్

**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్26:** గ్రూప్ -1 అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. గ్రూప్–1 అభ్యర్థుల పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. రిజర్వేషన్లతో పాటు పలు అంశాలపై హైకోర్టును గ్రూప్–1 అభ్యర్థులు ఆశ్రయించారు. వారి పిటిషన్‌పై గురువారం హైకోర్టులో విచారణకు వచ్చింది. ఇప్పటికే గ్రూప్–1 పరీక్షలు పూర్తి అయ్యాయి. దీంతో రిజర్వేషన్లు తేలేంత వరకు గ్రూప్–1 ఫలితాలను ఆపాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

# అల్పపీడనం ప్రభావంతో పలు ప్రాంతాల్లో వర్షం

**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్26:** అల్పపీడనం ప్రభావంతో హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో గురువారం మోస్తరు వర్షం కురిసింది. వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. నగరంలోని సికింద్రాబాద్, తిరుమలగిరి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట, బోరబండ, కూకట్‌పల్లి, బాచుపల్లి, తార్నాక, కోఠి, నాంపల్లి, హిమాయత్ నగర్ తదితర ప్రాంతాల్లో వర్షానికి జనం తడిసి ముద్దయ్యారు. వర్షానికి తోడు చలి తీవ్రత కూడా పెరగడంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.



# మనమంతా కలిసి పనిచేద్దాం రండి..

(మొదటి పేజీ తరువాయి)

పలు అంశాలపై అధ్యయనం చేయనుంది. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనుంది. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఇండస్ట్రీ ప్రముఖులు తమ సూచనలను ఉప సంఘం దృష్టికి తీసుకెళ్లనున్నారు.తెలుగు సినిమా ఇండస్ట్రీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. సినిమా పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు సిఎం రేవంత్ ను కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి సర్కార్ అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలని చెప్పారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని సిఎం సూచించారు. ఈ క్రమంలో సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు. సినీ ప్రముఖులతో సీఎం భేటీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం‘ అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో పెద్ద సదస్సులు నిర్వహించి ఇతర సినీ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇండస్ట్రీకి ఏం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని మేమూ కొనసాగిస్తాం. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం‘ అని సీఎం వివరించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని.. ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. ‘ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతుంది. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేదే మా కోరిక. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలి‘ అని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు. ‘తెలంగాణలో అద్భుతమైన పర్యటన ప్రదేశాలున్నాయి. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అందరు సీఎంలూ పరిశ్రమను బాగానే చూసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా మాకు ప్రోత్సాహం అందిస్తోంది. దిల్‌రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించడం హర్షణీయం అని దర్శకుడు రాఘవేంద్రరావు అన్నారు. ‘నేను చిన్నప్పటి నుంచి పరిశ్రమను చూస్తున్నా. హైదరాబాద్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాలి. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. సంధ్య థియేటర్ ఘటన మమల్ని ఎంతగానో బాధించింది. ఎన్నికల ఫలితాల మాదిరిగానే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుంది. సినిమా రిలీజ్‌లో పోటీ వల్లే ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమాలు విడుదలవుతున్నందున విస్తృతంగా ప్రమోషన్లు చేస్తున్నాం అని మురళీ మోహన్ అన్నారు. ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా ఉండాలి. నగరాన్ని ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్‌గా చేయాలనేది మా కల అని నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం అనంతరం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. సీఎంతో చర్చించిన విషయాల గురించి తెలియజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధే ఈ మీటింగ్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తెలుగు సినిమా స్థాయిని పెంచేందుకు ముఖ్యమంత్రి తమకు కొన్ని విషయాల్లో దిశా నిర్దేశం చేశారని చెప్పారు. ఇటీవలి కాలంలో పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం ఏర్పడిందనే ప్రచారం జరిగిందని, అదంతా కేవలం అపోహ మాత్రమేనని స్పష్టం చేశారు. త్వరలోనే మరోసారి ముఖ్యమంత్రితో భేటీ అవుతామని చెప్పారు. తెలుగు సినీ పరిశ్రమ పట్ల తనకు ఉన్న విజన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాతో పంచుకున్నారు. తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం, పరిశ్రమ కలిసి పనిచేయాలనే దానిపై ఆయన చర్చించారు. అందుకు అనుగుణంగా మేమంతా కలిసి వర్క్ చేస్తాం. ఇండియన్ సినిమా వాళ్లే కాకుండా హాలీవుడ్ వాళ్లు కూడా హైదరాబాద్‌లో షూటింగ్స్ చేసుకునేలా ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే విషయంపై చర్చించారు. దానిపై చిత్రపరిశ్రమ మొత్తం మరోసారి చర్చించుకుని ఎఫ్‌డీసీ ద్వారా ఆయనకు సలహాలు, సూచనలు ఇస్తాం. హైదరాబాద్‌ను సినిమా ఇండస్ట్రీకి ఇంటర్నేషనల్ హబ్‌గా మార్చేందుకు అడుగులు వేస్తాం. డ్రగ్స్ విషయంలో ప్రభుత్వానికి సహకరిస్తాం. ఈ మధ్య జరిగిన కొన్ని అనివార్య సంఘటనల వల్ల పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరుగుతోంది. అది అపోహ మాత్రమే. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నేను బాధ్యతలు తీసుకుని వారం రోజులు అయింది. యూఎస్ వెళ్లి రాగానే ముఖ్యమంత్రిని కలిశాను. ఇండస్ట్రీ అభివృద్ధి మాత్రమే ఇక్కడ విషయం. బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు అనేది చిన్న విషయం. అది ముఖ్యం కాదు. ఇంటర్నేషనల్‌గా తెలుగు చిత్రపరిశ్రమను అభివృద్ధి చేయడం అనేది అజెండా‘ అని దిల్ రాజు తెలిపారు.

# మహారాష్ట్రలో ఓటర్ల జాబితా కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఓటర్ల జాబితాలో మార్పులు కారణంగానే బీజేపీ ఎన్ని స్థానాలు గెలుచుకుందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఫలితాల వెనుక సీఈసీ పాత్ర అనుమానా స్పదంగా ఉందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ప్రతినిధి బృందం.. ఎన్నికల సంఘాన్ని కలిసి ఆందోళన వ్యక్తం చేసింది. ఓటర్ల జాబితాలోని వ్యత్యాసాలను, ఓటర్ల సంఖ్య అసాధారణంగా పెరగడాన్ని ఎత్తి చూపించింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత 47 లక్షల మంది ఓటర్లు కొత్తగా చేరారని చేపించింది. అయితే కాంగ్రెస్ ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. కేవలం 2 శాతం మందే కొత్తగా చేరారని తెలిపింది. కొత్త ఓటర్లంతా 18–19 వయసు వారని పేర్కొంది.మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మహాయుతి కూటమి 230 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ 132, శివసేన 57, ఎన్సీపీ 41 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ కేవలం 16 స్థానాలే గెలుచుకుంది. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) (ఓజీనిపనీరజీని ÷ూతినిణర) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో దిల్లీ ఎయిమ్స్‌కి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, పలువురు కాంగ్రెస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఎయిమ్స్ వద్ద భద్రతను పెంచారు. ప్రస్తుతం మన్మోహన్ సింగ్‌ను అత్యవసర విభాగంలో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు సమాచారం. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వం లో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు.

# శాంతిభద్రతల్లో రాజీపడే ప్రసక్తే లేదు

- అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే
- బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేదే లేదు : సీఎం రేవంత్‌రెడ్డి



**తొలిఅక్షరం/హైదరాబాద్,డిసెంబర్26:** శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, అభిమానులను నియంత్రించాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇకపై బౌన్సర్లపై విషయంలో సీరియస్‌గా ఉంటామన్నారు. టికెట్ల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. అసెంబ్లీలో చేసిన ప్రకటనకే కట్టుబడి ఉంటామన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరిశ్రమ అభివృద్ధికి, ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని చెప్పారు. మహిళల భద్రత, డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో చొరవ చూపాలన్నారు. టెంపుల్, ఎకో టూరిజం ప్రమోట్ చేయాలని సూచించారు. పెట్టుబడుల విషయంలోనూ సినీ పరిశ్రమ సహకరించాలన్నారు. అన్ని అనుమతులుఉంటేనే సినీ ఇవెంట్లు నిర్వహించుకోవాలని తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలన్నారు. ఒక మహిళ ప్రాణం పోవడంతోనే సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నదని చెప్పారు. ఎవరిపై ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టలేదన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్

- కేసులతో భయపెట్టలేరని విమర్శలు
- ఇచ్చిన హామీలపై శ్రద్ధ పెట్టాలన్న వేముల

**తొలిఅక్షరం/నిజామాబాద్,డిసెంబర్26:** ఏడాది పాలనలోనే కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని, రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని బాల్కొండ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయే తప్ప ఏ రంగం పైనా శ్రద్ధ చూపడం లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కు సినీ హీరో అల్లు అర్జున్ మీద ఉన్న శ్రద్ధ ప్రజా సంక్షేమంపై లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతు భరోసా రాక, రుణమాఫీ రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తున్నందుకే రేవంత్ సర్కారు అక్రమంగా కేసులు పెట్టిస్తున్నదని వేముల మండిపడ్డారు. కేసులతో తమ గొంతు నొక్కలేరని స్పష్టం చేశారు.కేటీఆర్‌పై నమోదు చేసిన కేసు రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని గురువారం విమర్శించారు. ఈ రకమైన కాంగ్రెస్ దుశ్చర్యలు బీఆర్ఎస్ నేతల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయలేవని స్పష్టం చేశారు. కేటీఆర్ అంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వణుకు పుడుతున్నదని, ప్రజా సమస్యలపై ఆయన సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో వేధిస్తున్నదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం దబాయింపు ధోరణితో అక్రమ కేసులు పెడుతున్నదని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ దుర్మార్గ విధానాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పోరాడుతాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యవాదులు అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించాలని ÷ూజకీయంగా ఎదుర్కోలేని కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని బనాయిస్తున్న కేసులను ప్రజలు గమనిస్తున్నారు. అసెంబ్లీలో చర్చకు ధైర్యం చేయలేని ముఖ్యమంత్రి.. క్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేయాలని చూడడం రాజకీయ అమాయకత్వం తప్ప మరొకటి కాదు. కేసీఆర్ సైనికులం, తెలంగాణ ఉద్యమ పోరాటం నుంచి పుట్టుకొచ్చిన మమ్మల్ని మీ చిల్లర వ్యూహాలు భయపెట్టలేవు. పోరాటం మాకు కొత్త కాదు. అక్రమ కేసులతో గొంతు నొక్కలేరని హెచ్చరించారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా హామీలు అమలుచేయలేక ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను మళ్లించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని అన్నారు.





# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగిన పోతార్ల అనిత-వీరభద్రు దంపతుల కూతురు కవిత-గణేష్ ల వివాహమహోత్సవానికి ముఖ్య అతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ,మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగం ప్రశాంత్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఈదునూరి సాయికృష్ణ,కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి



**తోలి అక్షరం/పాపన్నపేట డిసెంబర్ 26:** ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల చెక్ డ్యామ్ వద్ద గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం హావేలీ ఘనపూర్ మండలం కుచన్పల్లి కి చెందిన కొజ్జాపురం వెంకటి (43) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గురువారం విందు నిమిత్తం ఏడుపాయలకు కుటుంబీకులతో కలిసి వచ్చారు. కుటుంబీకులు చెక్ డ్యామ్ సమీపంలో టెంట్ వేసుకొని వంటలు చేస్తుండగా వెంకటి స్నానం చేసేందుకు చెక్ డాం వద్దకు వెళ్లాడు. స్నానం చేస్తూ ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. కుటుంబీకులు విషయం తెలుసుకొని గజ ఈతగాలతో గాలించగా మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డుకు ఇబ్రహీం ఎంపిక

**తొలిఅక్షరం/గోదావరిఖని: డిసెంబర్ 26:** రామగుండం కార్పొరేషన్ పరిధి 9వ డివిజన్ జనగామ గ్రామానికి చెందిన ఇన్కమ్ టాక్స్ ఆడిటర్ ఎండి ఇబ్రహీం జాతీయస్థాయి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేషనల్ సోషల్ సర్వీస్ ఎక్సలెన్సీ అవార్డు కు ఎంపికైనట్లు అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్ మనీష్ గవాయి, ప్రియాంక సాతే గురువారం తెలిపారు. అంబేద్కర్ గ్లోబల్ ఫౌండేషన్, ఇండియన్ గెలాక్సీ ఫౌండేషన్ సంయుక్తంగా జనవరి 3న న్యూఢిల్లీ లోని న్యూ మహారాష్ట్ర సదన్ లో క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో ఈ అవార్డును ముఖ్య అతిథులు కేంద్ర సామాజిక సాధికారిక శాఖ మంత్రి రాందాస్ హత్వాలే, నేషనల్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా నేషనల్ ఉమెన్ కమిషన్ చైర్మన్ విజయ కె .రహత్కర్ ల చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేయబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇబ్రహీం గత కొంతకాలంగా సామాజిక సేవ చైతన్య కార్యక్రమంలో చురుకైన పాత్ర పోషిస్తున్నాడు. పర్సనాలిటీ డెవలప్మెంట్ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనర్ గా యువతీ యువకులకు ట్రైనింగ్ ఇచ్చి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో ఉపాధి కల్పించారు. జాతీయస్థాయి అవార్డు రావడం పట్ల పలువురు ఎండి ఇబ్రహీంను అభినందించారు.



# చదువుతోపాటు క్రీడారంగంలో రాణించాలి

- మరియరాణి హై స్కూల్ మైదానంలో చౌక్ బాల్ క్రీడాకారులకు బహుమతులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్






**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్26:** నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు తమకిష్టమైన క్రీడా విభాగంలో రాణిస్తే సమాజంలో తగిన గుర్తింపు వస్తుందని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. బుధవారం షాద్ నగర్ పట్టణంలోని మరియరాణి హై స్కూల్ మైదానంలో 15వ జూనియర్ చౌక్ బాల్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేసిన అనంతరం మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు క్రీడారంగంలో రాణిస్తున్నారని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో బహుమతులను పొందుతున్నారని చెప్పారు. క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందించడంతోపాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రజలు పొందవచ్చని, అన్ని వయస్సుల వారు తమకిష్టమైన ఆటలు ఆడుతూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను మరియరాని మైదానంలో నిర్వహించడం సంతోషకరమని, గెలుపొందిన క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. సకల సదుపాయాలతో క్రిడల పోటీలను నిర్వహించి విజయవంతం చేయడం లో మరియరాణి పాఠశాల ప్రిన్సిపల్, పీఈటీల పనితీరు ఆదర్శనీయమని కొనియాడారు. అథ్లెట్ శంకర్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ ఎం.ఎస్. నటరాజన్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, పలువురు నాయకులు, విద్యార్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# జననేతగా ఎదిగిన మానుకోట ముద్దుబిడ్డ"వేంనరేందర్ రెడ్డి"

- ఘనంగా ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ జన్మదిన వేడుకలు...
- ఎమ్మెల్యే డా.మురళి నాయక్..







**తొలి అక్షరం/నెల్లికుదురు, డిసెంబర్ 26:** జన నేతగా ఎదిగిన మానుకోట ముద్దుబిడ్డ వేం నరేందర్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వంలో కీలకం భూమికను పోసిస్తున్న దని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కొనియాడారు.గురువారం నెల్లికుదురు మండల కేంద్రంలో గెస్ట్ హౌస్ నందు మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ భూక్యా మురళీ నాయక్ మాట్లాడుతూ జనహృదయ నేత నరేందర్ రెడ్డి మానుకోట గడ్డపై పుట్టి రాష్ట్రస్థాయి లో ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి సలహాదారుడిగా నియమించ బడడంఎంతో గర్వకారణమని అన్నారు.వేం నేతృత్వంలో మానుకోట గడ్డ సర్వతోముఖ అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.వేం నరేందర్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణి చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు.ఈ కార్యక్రమమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి ,కేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, కురెల్లి సతీష్,మాజీ జడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు.మార్కెట్ కమిటీడైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపి టిసిలు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్నం శెట్టి నాగరాజు.రత్నపురం యాకయ్య,కొమురెల్లి,డాక్టర్ వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# లాల్ పహాడ్ చౌరస్తాలో రుచి బావర్చి రెస్టారెంట్ ప్రారంభోత్సవం

- ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**తొలి అక్షరం/చౌదరిగూడ, డిసెంబర్26:** మంచి రుచికరమైన, శుభ్రత కూడిన నాణ్యమైన భోజన పదార్థాలను ప్రజలకు అందించి మంచిగా వ్యాపారం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రుచి బావర్చి రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. జిల్లేడు చౌదరిగూడ మండలం లాల్ పహాడ్ చౌరస్తాలో గారెల రాజు, అశోక్, ప్రవీన్ ల రుచి బావర్చి రెస్టారెంట్ ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రుచి బావర్చి రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి మనిషికి జీవితంలో ముఖ్య భాగం అయిన ఆహార పదార్థాల విషయంలో ఎంతో శ్రద్ధగా ఉండాలని, వ్యాపారంతో పాటు ప్రజల ఆరోగ్యంపై కూడా శ్రద్ధ ఉంచుతూ, కల్తీ పదార్థాలు వాడకుండా స్వచ్ఛమైన శ్రేష్టమైన నాణ్యమైన ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలని యజమానులకు సూచించారు.హోటల్ వ్యాపారము ప్రజల ఆరోగ్యానికి ముడిపడి ఉన్నది కాబట్టి స్వచ్ఛమైన భోజన పదార్థాలను భోజన ప్రియులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మ కొందుర్గు మాజీ జడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ, మాజీ సర్పంచులు బాబు రావు, మల్లేష్, గౌస్, గోపాల్, మాజీ ఎంపిటిసి ప్రమోద్ రావు, బండి రాజు, చేగూర్ పీఏసీఎస్ చైర్మన్ అశోక్, చేగూర్ మాజీ పీఏసీఎస్ విట్టల్, బిఆర్ఎస్ నాయకులు మహాదేవ్ పూర్ రవిందర్ రెడ్డి, జంగిలి కుమార్, క్రిష్ణ, బిఆర్ఎస్ యువ నాయకులు దినేష్ సాగర్, రాజు, మధు, రామచంద్రయ్య, ధీమ గణేష్, నరేష్, సత్యం ముదిరాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# 24వ మండల పూజా కార్యక్రమంలో ది న్యూ మాంటిసోరి పాఠశాల రెస్పాండెంట్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి దంపతులు





**తొలిఅక్షరం/నర్సంపేట, డిసెంబర్ 26:** నర్సంపేట శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 24వ మండల పూజ మహోత్సవాల్లో భాగంగ అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమానికి ద న్యూ మాంటిసోరి పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర జగన్మోహన్ రెడ్డి దంపతులు పాఠశాల ప్రధాన అధ్యాపకులు కుంభ రాజా పాపిరెడ్డి దంపతులు ముఖ్యఅతిథిగా పాల్గొని,అయ్యప్ప స్వామి అభిషేకం పడిపూజ కార్యక్రమాల ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆశీర్వాదం తోఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అన్నారు ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలను అందించడం జరిగింది.అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ పడిపూజ అన్నదాన దేవాలయ నిర్మాణ దాతలు అయ్యప్ప స్వాములు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయి పోటీలకు జడ్పీహెచ్ఎస్ రెడ్లవాడ విద్యార్థులు



తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 26:వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జడ్పీహెచ్ఎస్ రెడ్లవాడ విద్యార్థులు 27 నుంచి 29వ,తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లాలోని నిర్వహిస్తున్నటువంటి సీఎం కప్ కబడ్డీలో జడ్పీహెచ్ఎస్ రెడ్లవాడ పాఠశాల నుంచి బి భార్గవి నిహారిక, చరణ్ పాల్గొంటున్నారు. అదేవిధంగా హైదరాబాదులోని సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించేటువంటి అత్యా- పత్య క్రీడలో శైలజ,నిరోషా,ప్రవళిక, సంగీత,మహేష్, చరణ్,సంతోష్, హరికృష్ణ రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్ట్ కావడం జరిగింది. విద్యార్థిని విద్యార్థులకు శిక్షణ ఇచ్చినటువంటి పీఈటి సతీష్ కుమార్ ని విద్యార్థులను నెక్కొండ ఎంఈఓ రత్నమాల, మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతవ పాటు క్రీడలలో కూడా రాణించేటువంటి విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభ కలిగినటువంటి విద్యార్థులు కూడా ఉంటారు. కానుక ప్రతి విద్యార్థి కూడా అవకాశం ఇస్తే వాళ్ళ యొక్క సృజనాత్మకతను క్రీడా స్ఫూర్తిని నిరూపించుకునేటువంటి విద్యార్థిని ,విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఇన్చార్జి హెచ్ఎం జె, సునీల్ ఆటలలో సెలెక్ట్ అయిన విద్యార్థులను అభినందించారు.

## గెలుపు,ఓటములు సమానంగా తీసుకోవాలి

- చౌదరిగూడ ప్రీమియర్ లీగ్ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





తొలి అక్షరం/చౌదరిగూడ, డిసెంబర్26: చౌదరిగూడ మండలం కేంద్రంలో 5 వ సీజన్ చౌదరిగూడ ప్రీమియర్ లీగ్ ముగింపు సందర్భంగా క్రీడాకారులకు బహుమతులు అందజేసి క్రీడాకారులు ఉద్దేశించి మాట్లాడుతూ గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలి, గెలిచిన క్రీడాకారులు అదే స్ఫూర్తితో ముందుకు సాగాలి ఓటమి చెందిన క్రీడాకారులు అధైర్య పడకుండా గెలుపు కోసం ప్రయత్నం చేయాలి అని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో క్రికెట్ ను ఒలింపిక్స్ క్రీడల్లో చేర్చే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజు, మాజీ ఎంపీపీ తనయుడు ఆంజనేయులు, బీసీ సెల్ తాలూకా అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ వైస్ ఎంపీపీ ఇజాజ్, మాజీ వైస్ ఎంపీపీ చంద్ర బాబు, మాజీ సర్పంచులు బాలరాజు, సలీం, నర్సింలు, గోపాల్, నాయకులు కార్యకర్తలు రవి, కేక్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తొలి అక్షరం ఎడిటర్ పస్తం సైదులు



తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్26: ఖమ్మం పట్టణ కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ లో గురువారం ప్రముఖ వ్యాపారవేత్త కొత్త వెంకట్రావు కుమార్తె వివాహ వేడుకల్లో తొలి అక్షరం తెలుగు దినపత్రిక ఎడిటర్ పస్తం సైదులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో కొత్త వెంకట్రావు కుమారుడు, వారి బంధువులు వధువు వరుడు బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దపల్లిలోని చీకురాయి చౌరస్తా వద్ద కారును ఢీకొన్న లారీ

- అతివేగంగా వచ్చిన లారీ కారును వెనుక వైపు నుండి ఢీకొట్టడంతో నుజ్జు అయిన కారు

తొలి అక్షరం/పెద్దపల్లి:కేంద్రంలోని చేకురాయి చౌరస్తా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. గోదావరిఖని నుండి సుల్తానాబాద్ వైపు వెళుతున్న కారును వెనక నుండి వస్తున్న లారీ అతివేగంగా ఢీకొట్టింది. ప్లైవుడ్ లోడ్ తో వస్తున్న లారీ కారును ఢీకొట్టడంతో డివైడర్ మధ్యనే ఇరుక్కుని పోయింది. దీంతో బుజ్జునుచ్చైనా కారులో నుండి డ్రైవర్ను స్థానికులు బయటకు తీశాను. కారు మజ్జు అయినప్పటికీ కారులో ఒక్కరే ఉండి అతడు స్వల్ప గాయాలతో బయటపడడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.



## న్యూడెమోక్రసీ పార్టీల విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ



తొలి అక్షరం/దంతాలపల్లి డిసెంబర్ 26: సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రెండు పార్టీల విలీన సభ ఈనెల 28న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని దీనికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ దంతాలపల్లి మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. అనంతరం జరిగిన ప్రచార సభలలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న మాట్లాడుతూ భూమి భుక్తి ఈ దేశ విముక్తి కోసం విప్లవ పార్టీల అవతరించాయని ఆ పోరాట క్రమంలో లక్షలాది ఎకరాల భూములను ప్రజలకు పంచిపెట్టిన చరిత్ర విప్లవ పార్టీలకు ఉందని వారన్నారు. ఈ విప్లవ ఉద్యమంలో పదివేల మందికి పైగా తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించారన్నారు చిన్నచిన్న విభేదాలతో విడిపోయిన పార్టీలు నేడు ఐక్యం కావాల్సిన అవసరం ఉన్నది ఈ విలీన సభ ఈ ఐక్యత దేశానికి మార్గదర్శకం కావాలని వారు పిలుపునిచ్చారు.నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆదివాసులను అడవుల నుండి గెంటి వేయడం కోసం నూతన చట్టాలను తీసుకువస్తుందని విప్లవ పార్టీల చీలికలే పాలకవర్గాలు బలంగా మారి ఈ చట్టాలకు పునాది వేస్తున్నాయని వారు అన్నారు. ఈ క్రమంలోనే విప్లవ పార్టీల ఐక్యత అవసరమని వారన్నారు. ఈ దేశంలో చిన్న చిన్న ముక్కలుగా ఉన్న విప్లవ పార్టీలు ఒక తాటిపైకి రావాలని ఆయన అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు చిర్రా యాకన్న, ఇరుగు నాగన్న, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు గోడిశాల మనోజ్,వెంకన్న,మల్లేష్,మురళీ తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు





తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్26: కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు, నాయకునికి పార్టీ, ప్రభుత్వం అండగా ఉంటుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట ఎస్సీ కాలనీ నందు అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. అనంతరం 65వ డివిజన్ నాయకులు అయ్యాల రాంరెడ్డి ఆధ్వర్యంలో దేవన్నపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాల నందు SDF నిధుల నుం చి సుమారు రూ.4లక్షల 60 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన మరుగుదొడ్లను ప్రారంభించారు.

### పార్టీ యే ఊపిరిగా పనిచేసిన నాయకులకు సన్మానం

సంవత్సరం క్రితం జరిగిన సాధారణ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గంలో వాల్ పోస్టర్లు,వాల్ పెయింట్స్, పార్టీ గురించి డే అండ్ కష్టపడ్డ వారి సేవలను నేనెప్పుడూ మర్చిపోనని, వారికి పార్టీ అండ, నా సహకారం, సపోర్టు ఉంటుందని వారన్నారు. 65వ డివిజన్ అధ్యక్షులు పోలేపాక అశోక్ (ఎస్సీ సెల్ ) ఆధ్వర్యంలో టీం వర్క్ చేసినటు వంటి నందిపాక భాస్కర్, జన్ను బన్నీ, జొన్నలగడ్డ నగేష్, గుండెటి బాబు లను శాలువాతో సన్మానించి, అభినందించారు. పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

## కాజీపేటలో ఘనంగా ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ ఆధ్వర్యంలో...

తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్26: తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారు, వేం నరేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని గురువారం కాజీపేట పట్టణంలోని 47వ డివిజన్ డీజిల్ కాలనీ చౌరస్తా వద్ద ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ ఆధ్వర్యంలో వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పసునూరి మనోహర్ కేక్ కట్ చేసి, స్వీట్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్య భూమిక పోషిస్తూ.. బడుగు బలహీన వర్గాలకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయడంలో ముందు వరుసలో ఉన్నారని, హనుమకొండ, కాజీపేట పట్టణాభివృద్ధికి తన వంతు సహకారం అందించి, అభివృద్ధికి తోడ్పడరన్నారు. వేం నరేందర్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో వసంతాలు జరుపుకోవాలని, నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ.. రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పసునూరి మనోహర్ ఆకాంక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.కాజీపేట కాంగ్రెస్ పార్టీ 47 వ డివిజన్ కార్యకర్తలు చందుపట్ల మాధవరెడ్డి, కంకణాల సురేందర్, రాజారపు యాదగిరి, కాంపెల్లి లక్ష్మణ్ , బైరి సత్యం ,తంగళ్ళపల్లి సమ్మయ్య ,జవాజి నరేందర్, ధనరాజ్ ,పొలిమేర గోపి, కందుకూరి ఎల్లయ్య ,శ్రీనివాస్, మునిగాల ప్రసాద్ ,నాతరి శ్రీనివాస్, నదునూరి జానీ ,వలబోజు రవీందర్, మోహన్, విజయ్, బొబ్బిలి రవి, షౌకత్ అలీ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## రుచి డైరీ ప్రారంభోత్సవంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్26: షాద్ నగర్ పట్టణంలోని చటాన్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రుచి డైరీ కేంద్రం ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను యజమాన్యం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, నేతలు రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్ కౌన్సిలర్, అగ్గనూర్ బస్వం, చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్ కొప్పునూరి ప్రవీణ్, బచ్చలి నరేష్, ముబారక్ అలీ ఖాన్, ఖదీర్, శ్రీనివాస్ రెడ్డి, సాయిరాం ,శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిపిఐ నూరేళ్ల జెండా పండుగ ..



తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 26:భారత కమ్యూనిస్టు పార్టీ నూరేండ్ల జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.గురువారం మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100 సంవత్సరాలు అడుగిడుతున్న సందర్భంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల కార్యదర్శి బైసా స్వామి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా బైసా స్వామి మాట్లాడుతూ నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం లక్షలాది ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టునిస్తులదని,కార్మికుల కోసం కర్షకుల కోసం వీరి హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ కీలక భూమికను పోషించిందని,ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు చీకటి సోమయ్య, చిర్రా వెంకటేశ్వర్లు,తూటి వెంకట్ రెడ్డి,సత్యనారాయణ, గంట నాగన్న ,ఎస్ కే రఫీ, శ్యామల్ సలీం, బి. రాజేష్, ఇత్తారి జి పద్మ ,టి. సుధాకర్ రెడ్డి, శ్రీరామ్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ..



తొలి అక్షరం/నెల్లికుదురు,డిసెంబర్ 26:ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి జన్మ దిన వేడుక ఘనంగా నిర్వహించారు.గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆద్వర్యంలో నిర్వహించిన పుట్టిన రోజు వేడుకలలో డీసీసిఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మద్ది రాజేష్,మండల వర్కింగ్ ప్రసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనెందర్ ఏఎంసి డైరక్టర్ భాస్కర్ నాయక్.నాయకులు వెన్నం క్రాంతి,పులి మురళి.సాయి సమరం,భీమన్న తదితరులు పాల్గొన్నారు.

## బి. కే రిసార్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే..

తొలి అక్షరం/సుల్తానాబాద్:డిసెంబర్26: సుల్తానాబాద్ మండలం, చిన్నకల్వల ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన బి. కే రిసార్ట్ ను స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ప్రారంభించారు.అనంతరం రిసార్ట్ యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిలుక సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ స్నేహానికి నిలువెత్తు నిదర్శనం"వేం":ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్..

**● మహబూబాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ● ఘణపురపు అంజయ్య .. ఘనపురపు అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు**





**తొలి అక్షరం/నెల్లికుదురు, (మహబూబాబాద్) డిసెంబర్ 26:** నిస్వార్థ స్నేహానికి నిలువెత్తు నిదర్శనం వేం నరేందర్ రెడ్డి అన్ని మహబూబాబాద్ ఆర్బన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఘణ పురపు అంజయ్య అన్నారు.నిరంతరం శ్రమించే శ్రామికుడు, మృదుస్వభావి స్నేహానికి నిలువెత్తు నిదర్శనం, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో రేవంత్ రెడ్డి అడుగులో అడుగై, నిరంతరం నీడగా ఉన్నా స్నేహశీలి, ప్రభుత్వంలో గౌరవ సలహాదారుడిగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నడాని గురువారం వేం నరేందర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లిఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి బాణ సంచాలు కాల్చి స్వీట్లు పంచి, జిల్లా కేంద్రంలో 2000 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ఈ జన్మ దిన వేడుకల్లోముఖ్య అతిథిగా శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ పాల్గొని మాట్లాడుతూ,మానుకోట ముద్దుబిడ్డ వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నిరంతర కృషి సాధన చేసిపట్టుదల తోకాంగ్రెస్ పార్టీని అధికారం లోకి తీసుకు రావడం లో ముఖ్య భూమిక పోషించారని,పార్టీ గుర్తించి ముఖ్యమంత్రి సలహా దారుడిగా నియమించడం మానుకోట కు ఎంతో గర్వకారణమన్నారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ వ్యవసాయం కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, వార్డు కౌన్సిలర్స్, బుజ్జి వెంకన్న , విజయలక్ష్మి, హరి సింగ్ ,రవి అసెంబ్లీ కోఆర్డినేటర్ బండి శ్రీనివాస్, కొరివి మండల ప్రెసిడెంట్ అంబటి వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నేరుటి లక్ష్మీనారాయణ, బత్తుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ మరిపెడ కాలం రవీందర్ రెడ్డి,టీపిసీసీ ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పింద్రాల రాందాసు, ఐ ఎన్ టి యు సి,జిల్లా అధ్యక్షులు రామ్ శెట్టి వీరేందర్, టౌన్ ప్రధాన కార్యదర్శి మాందటి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు అజ్మీరా సురేష్, నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూలకంటి సీతారాంరెడ్డి, అంగోత్ వెంకన్న బండి మల్లేష్, సురేష్, దయ్యాల శ్రీధర్ కొన్ని రామకృష్ణారెడ్డి తల్లూరి గంగాధర్ జిల్లా నాయకులు , బయ్యారం మండల పిఎస్ఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మాసాడి శ్రీనివాస్, కేసముద్రం మండల ఓబీసీ అధ్యక్షులు చిట్ల సంపత్, టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు, బండారు చిరంజీవి, గండు కార్తీక్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ, నాయకులు రియాజ్, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు ప్రసాద్ నాయక్ యూత్ కాంగ్రెస్ నాయకులు వంశీ సిద్దు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శాంతన్ రామరాజు, గుంజే హనుమంతు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గాంధీ వీరన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాళ్ల. నరసింహారావు భువనగిరి గిరిధర్ గుప్తా, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి ఖలీల్, మైనార్టీ సెల్ నాయకులు,నాయకులు, ఆవుల సతీష్, శేఖర్, నాజర్, హలీం జాకీర్ ఫయాజ్, మహమ్మద్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు విజయలక్ష్మి ఏ బ్లాక్ అధ్యక్షాలు ముక్యా విజయలక్ష్మి, 13 వార్డ్ నాయకులు, నలమస రవీందర్, సంతోష్, వెంకటేష్, రాజమ్మ సిరిపురం వీరన్న టౌన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బట్టుదేవ్ సింగ్ బండి వెంకన్న, దండెం వెంకన్న భూఖ్య సురేష్, 17 వార్డు లింగన్న, ఇంచార్జి బీమా నాయక్, మహిళ నాయకులు వినోద సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సలహాదారును కలిసిన కరీంనగర్ సుడా చైర్మన్...

**తొలి అక్షరం/కరీంనగర్, డిసెంబర్ 26:** తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని గురువారం కరీంనగర్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేశారు.

## ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్26:**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాల) వేం నరేందర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని గురువారం ని వారి నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ.. రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

# హొటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్


**● శంషాబాద్ పట్టణంలోని తొండుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ● వేగంగా విస్తరిస్తున్న శంషాబాద్ పట్టణంలో అన్ని హంగులతో నూతన హొటల్ నిర్మాణం ● ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో ప్రారంభోత్సవం చేయించిన హొటల్ నిర్వాహకుడు మేకల వెంకటేష్ ముదిరాజ్**





**తొలి అక్షరం/శంషాబాద్, డిసెంబర్26:** రంగారెడ్డి జిల్లా,శంషాబాద్ పట్టణంలో నూతన హొటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంషాబాద్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో నూతన హొటల్ ను ప్రారంభోత్సవం చేయించారు. సకల సౌకర్యాలతో అన్ని హంగులతో నిర్మించిన ఈ హొటల్ ను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ హైదరాబాద్ కు అతి సమీపంలో బాగా అభివృద్ధి చెందుతున్న ఒక ప్రాంతం శంషాబాద్ పట్టణమని అందులోనూ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పెట్టుబడి తదుపరి హబ్ గా శంషాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతుంది. పట్టణానికి అటు హైదరాబాదుకు ఇటు గచ్చిబౌలి మధ్యలో ఈ పట్టణం ఉండడం అతి సమీపంలో విమానాశ్రయం ఔటర్ రింగ్ రోడ్డు అందుబాటులో ఉండడం ఒక అదృష్టం.ఆలోచన ఉండాలి కానీ ఏ బిజినెస్ అయినా త్వరగా అభివృద్ధి చెందాలంటే శంషాబాద్ పట్టణానన్నె ఎంచుకుంటున్నారని.రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో ఉన్నందున వాణిజ్య మరియు నివాస అవసరాల కోసం ఇక్కడ చాలా డిమాండ్ ఉందని ఇతర ప్రాంతాలకు కనెక్టివిటీ ఎక్కువ ఉండడంతో హొటల్ వ్యాపారానికి కూడా ఇక్కడ చాలా డిమాండ్ ఏర్పడిందని. హైదరాబాద్ పట్టణానికి వచ్చే యాత్రికులు ముందుగా చూసేది మంచి సౌకర్యవంతమైన హొటల్స్ అని ఇది దృష్టిలో ఉంచుకొని మన కౌన్సిలర్ వెంకటేష్ ఈ హొటల్ని నిర్మించడం శుభపరిణామం అని అన్నారు. కస్టమర్ల అభిరుచికి అనుగుణంగా వారి అవసరాలకు అనుగుణంగా అన్ని హంగులతో లగ్జరీతో కూడిన హొటల్ ను పట్టణానికి సమీపంలోని తొండుపల్లి గ్రామంలో నేషనల్ హైవేకు పక్కన నిర్మించడం ద్వారా అందరికీ అందుబాటులో ఉంటుందని అన్నారు. వెంకటేష్ రాజకీయంగానే కాకుండా మంచి వ్యాపారవేత్తగా స్థిరపడాలని ఆకాంక్షిస్తున్నానని అన్నాడు. పట్టణానికి చెందిన పలువురు రాజకీయ నేతలు వ్యాపారస్తులు పార్టీ కార్యకర్తలు నాయకులు శ్రేయోభిలాషులు పాల్గొని మేకల వెంకటేష్ ముదిరాజ్ కు అభినందనలు తెలియజేశారు.


## మీసేవ పేరుతో నకిలీ వెబ్సైట్




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్26:** https://meesevatelangana.in పేరుతో ఓ నకిలీ వెబ్సైట్‌ను కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు ప్రారంభించారు. అది మన మీసేవ వెబ్సైట్‌కి ప్రతిరూపం. కొత్త కేంద్రాల కేటాయింపుల కోసం డిపాజిట్లు కూడా సేకరిస్తున్నారు. దయచేసి ఈ నకిలీ వెబ్సైట్ గురించి వి ఎల్ఈలు పౌరులందరికీ తెలియచేయునది ఏమనగా నకిలీ వెబ్సైట్‌లో లాగిన్ చేయవద్దని లేదా నకిలీ వ్యక్తులకు ఎలాంటి మొత్తాన్ని చెల్లించవద్దని అంద రికీ తెలియచేస్తున్నాం.వెబ్సైట్ లింక్: https://meesevatelangana.in మేము వీలైనంత త్వరగా వెబ్సైట్‌ను మూసివేయడానికి ప్రయత్ని స్తున్నామని ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

# సినిమా వాళ్లను బెదరించే ప్రయత్నం

**● సిఎం తీరుపై మండిపడ్డ హరీష్ రావు**



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్26:** సినిమా వాళ్లను భయపెట్టి సీఎం మంచి చేసుకోకూడదని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం రాజకీయం చేస్తోందని అన్నారు. గురుకులాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను సీఎం పరామర్శించిన సందర్భాలు లేవు. రాష్ట్రంలో ఓ సర్పంచి ఆత్మహత్య చేసుకుంటే.. అందుకు కారణమైన సీఎం తమ్ముడిని ఎందుకు అరెస్టు చేయలేదు? చట్టం అందరికీ సమానమన్న సీఎం.. వాళ్ల తమ్ముడిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని హరీశ్‌రావు ప్రశ్నించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను గురువారం భారాస నేతలు పరామర్శించారు. ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వివేకానంద, బండారు లక్ష్మారెడ్డి, సీనియర్ నేతలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, నవీన్ రావు తదితరులు ఆసుపత్రికి చేరుకుని బాలుడి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు, కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ప్రకటించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 'శ్రీతేజ్‌కు మెరుగైన వైద్యం అందిస్తున్నట్టు కిమ్స్ డాక్టర్లు చెప్పారు. బాలుడు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాం. శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌కు మనోధైర్యం ఇమ్మని కేసీఆర్ ఆదేశించారు. మృతిచెందిన రేవతి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థిస్తున్నాం.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**తొలి అక్షరం/ఖానాపురం, డిసెంబర్ 26:** చిలకమ్మ తండా గ్రామ మాజీ సర్పంచ్ బానోతు వెంకన్న మనవరాలు మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరై చిన్నారి ని ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాజీ వైస్ ఎంపీపీ కుమారాని ఉపేందర్ రెడ్డి,చిలుకమ్మ తండా గ్రామ పార్టీ అధ్యక్షులు ధరవత్ దేవేందర్ శ్రీనివాస్ ,రాంబాబు, బండి రవి ,సంపత్, నాగరాజు,కుమార్ యూత్ నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నా..

- అట్టహాసంగా గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ స్పోర్ట్స్ మీట్ 2024 ముగింపు కార్యక్రమం
- ప్రెస్‌క్లబ్‌లో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని
- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు), డిసెంబర్26:** జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు తాను కట్టుబడి ఉన్నానని, నిరంతరం అందరికీ అందుబాటులో ఉండి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ 2024 ముగింపు కార్యక్రమం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, మాజీ మేయర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ హాజరయ్యారు. అనంతరం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టులు సమాజ అభ్యున్నతికి పాటుపడాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియా సమాజంలో జరుగుతున్న లోటుపాట్లను సరిదిద్దేందుకు నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. అన్ని రంగాలతో పాటుగా మీడియాలో కూడా ఒక్కోసారి వింత పోకడలు చూస్తున్నామని.. అలాంటి వాటిని సరిదిద్దుకుంటూ ముందుకెళ్లడమే ప్రస్తుతం మన ముందున్న కర్తవ్యం అన్నారు. తాను 30 ఏళ్లుగా రాజకీయాల్లో రాణిస్తున్నానంటే.. అందుకు జర్నలిస్టుల సహకారం సంపూర్ణంగా ఉండటమే కారణమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మరో అతిథి ఎర్రబెల్లి స్వర్ణ మాట్లాడుతూ.. తాను మేయర్ గా ఉన్న సమయంలో జర్నలిస్టులకు సొంత ఇంటి కలను నిజం చేసేందుకు ప్రకాష్ రెడ్డి పేటలో ఇందిరమ్మ కాలనీ పేరిట ఒక కాలనీని ఏర్పాటు చేసి అందులో ఆ రోజుకు వర్కింగ్ లో ఉన్న జర్నలిస్టులందరికీ బీపీఎల్ కింద ఇంటి స్థలాన్ని అందించామని తెలిపారు. అందులో ఇప్పుడు చాలామంది ఇండ్లు కట్టుకొని



నివసిస్తున్నారని.. అది చూసి చాలా సంతోషిస్తున్నానని చెప్పారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ అభివృద్ధి పనులు కొనసాగుతూనే ఉంటాయని.. క్లబ్బు ప్రహరీ గోడకు 10 లక్షల రూపాయలు కేటాయించి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కి, కృతజ్ఞతలు తెలియజేశారు. కాజీపేట మీడియా పాయింటుకు సొంత భవన నిర్మాణం కోసం 500 గజాల స్థలాన్ని కేటాయించి భవన నిర్మాణానికి సాయం అందించాలని కోరారు. జర్నలిస్టుల చిరకాల కోరిక సొంతింటి స్థలం అందించేందుకు కృషి చేయాలని ఎమ్మెల్యే నాయినికి విజ్ఞప్తి చేశారు. ప్రెస్ క్లబ్ కు బొద్రాయి లాంటివాడని.. తమకు ఏ సమస్య వచ్చినా ఎంఎల్ఏ తలుపు తడదామని ఈ సందర్భంగా చెప్పారు. జర్నలిస్టుల కుటుంబాల సంక్షేమం కోసం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కృషి చేస్తుందని ఈ సందర్భంగా అధ్యక్షులు వేముల నాగరాజు గుర్తు చేశారు. స్పోర్ట్స్ మీట్ లో భాగంగా విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. కార్యక్రమంలో కళాకారుల ఆటపాటలు హైలెట్‌గా నిలిచాయి. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోల్ల అమర్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాడిపెల్లి మధు, టియుడబ్ల్యూజె (%ఎ%143) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీ.ఆర్.లెనిన్, టిబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, టియుడబ్ల్యూజె(ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, కార్యదర్శి తోట సుధాకర్, వరంగల్ జిల్లా కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, టీయూడబ్ల్యూజే హెచ్ 143 హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మస్కపురి సుధాకర్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మెండు రవీందర్, కార్యదర్శి ఉమేందర్, ఐజేయు యూనియన్ రాష్ట్ర హౌసింగ్ అండ్






వెల్ఫేర్ కన్వీనర్ వల్లాల వెంకటరమణ, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పి.వి. మదన్ మోహన్, పిన్నా శివకుమార్, గడ్డం కేశవమూర్తి, ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్లు గోకారం శ్యామ్, బొడిగె శ్రీను, కోడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, అల్లం రాజేష్ వర్మ, యాంసాని శ్రీనివాస్, సహాయ కార్యదర్శిలు సంపేట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, వలిశెట్టి సుధాకర్, పొడిచెట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు దొమ్మటి శ్రీకాంత్, జనగాని ఆంజనేయులు, ఎం.డి.నయీం పాషా, కమటం వేణుగోపాల్, గుండెబోయిన దిలీప్ కుమార్, కందుకూరి సంజీవ్, డాక్టర్ నన్నపనేని భరత్ కుమార్, మంచాల రాజు, బాలవారి విజయ్ రాజ్, సీనియర్ జర్నలిస్టులు సంగోజు రవి, కంకణాల సంతోష్, పెండెం వేణుమాధవ్, గుంటి విద్యాసాగర్, ముగ్ధం, కొండం రవీందర్ రెడ్డి, మ్యాడం రజినీకుమార్, పొగాకుల అశోక్, పెద్దీష్, కృష్ణమోహన్, ప్రశాంత్, వెంకటరత్నం, రంజిత్, డెస్క్ జర్నలిస్ట్ నేతలు వర్దెల్లి లింగయ్య, సోమనర్సయ్య, మైదం సుధాకర్,జర్నలిస్టులు చెరుకు వేణుప్రసాద్, పబ్బు సతీష్, వేణు, తిరుపతి, తోట తిరుమల్‌లు పాల్గొన్నారు.

## భౌతికాయానికి పూలమాలలు వేసిన డోర్నకల్ మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్



**తొలి అక్షరం/కురవి, డిసెంబర్ 26:** మండలం చింతపల్లి గ్రామంలో టిఆర్ఎస్ నాయకులు గంధసిరి ఎల్లయ్య మాతృమూర్తి లచ్చుమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ గురువారం రోజున తుది శ్వాస విడిచినారు. గంధసిరి లచ్చుమ్మ భౌతికాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్, వారి వెంట బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చి రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ దొంగలి నరసయ్య, మామిళ్ళ వెంకన్న, బికోజి, శ్రీ శ్రీశైలం , బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వంగపల్లి మల్లయ్యకు నివాళు లర్పించిన మంత్రి సీతక్క



**తొలి అక్షరం/హనుమకొండ, డిసెంబర్ 26 :** వేలేరు మండల కేంద్రానికి చెందిన సీఐ శంకర్ తండ్రి వంగపల్లి మల్లయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా.., ఈ విషయం తెలుసుకొని, బాధిత కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ వేలేరు గ్రామంలోని శంకర్ నివాసానికి చేరుకొని, సిఐ శంకర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంత్రి వెంట వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేరాల తీరుపై వార్షిక నివేదికను వెల్లడించిన జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్




- గతేడాదికంటే పెరిగిన కేసుల సంఖ్య

**తొలి అక్షరం/జగిత్యాల,డిసెంబర్26:** జగిత్యాలజిల్లాలో గతంకంటే కేసుల సంఖ్య పెరిగినప్పటికీ శాంతిభద్రత విషయంలో భాగానే ఉందని జగిత్యాల జిల్లా ఎస్పీఅశోక్‌కుమార్ అన్నారు.జిల్లాలో 2023లో 4 వేల 999 కేసులు నమోదైతే ఈ ఏడాది 5 వేల 9వందల 19 కేసులు నమోదయ్యాయని అన్నారు.అత్యధికంగా జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో 791 కేసులు నమోదవుతేఅతి తక్కువగా బీర్‌పూర్ స్టేషన్‌లో 120 కేసులు నమోదైనట్లు వెల్లడించారుహత్య కేసులు 28, హత్యాచారా కేసులు గతం కంటే తగ్గాయని ఈ ఏడాది 40కేసులునమోదైనట్లుపేర్కొన్నారు.. రోడ్డు ప్రమాదాలు గతేడాదికంటే తగ్గాయని..ఈ ఏడాది 451 కేసులు నమోదైనట్లు తెలిపారు.జగిత్యాల: జిల్లాలో సమర్థవంతంగా పోలీసుల విధులు నిర్వహిస్తూ శాంతి భద్రతలకు కృషి చేస్తున్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం



జగిత్యాల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వార్షిక క్రైమ్ నివేదికను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్లో నిరంతరం సాగే సంస్కరణలకు అనుగుణంగా జిల్లా పోలీసు పని చేస్తుందని ఎస్పీ వెల్లడించారు.నేరాలు, శాంతిభద్రతల పరిస్థితులను పరిష్కరించడం మాత్రమే కాకుండా శాంతి, సామరస్యాన్ని కాపాడుతూ జగిత్యాల జిల్లా మతపరంగా సున్నితమైన ప్రాంతంగా ఉన్నప్పటికీ అందరితో పోలీస్ డిపార్ట్మెంట్ కలిసి పని చేస్తుందన్నారు. తీవ్రవాదుల ప్రాబల్య ప్రాంతంగా చరిత్ర ఉన్నప్పటికీ ప్రేరేపించే మూల కారణాలను తొలగించడానికి జిల్లా పోలీసు విస్తృతమైన మార్పులను తెలియచేసి ఒక బృందంగా విజయం సాధించామన్నారు. కేవలం పౌరులకు నేర రహిత వాతావరణంలో మెరుగైన జీవనానికి అనువదిస్తుందన్నారు. అంతేకాకుండా నా ఆటో ఈజ్ సేఫ్, మెగా జాబ్ మేళా, సేఫ్-రైడ్ వేర్ హెల్మెట్, షీ టీమ్స్, ఏ హెచ్ టి యూ, ఆపరేషన్ ముస్కాన్, ప్రతి సోమవారం బాధితుల కోసం గ్రీవెన్స్ సెల్, హెచ్ ఓ పి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లాలో ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. బందోబస్త్ విధులు, కమాండ్ వంటి అనేక కొత్త సవాళ్లు, కార్యక్రమాలు, ఆవిష్కరణలతో ఎన్నో విజయాలను జిల్లాపోలీసుసొంతంచేసుఉందన్నారు. నియంత్రణ, సైబర్ ఫోరెన్సిక్ ల్యాబ్, పరేడ్ గ్రౌండ్, ప్రభుత్వ సహకారంతో కొత్త ప్రధాన కార్యాలయం నిర్మాణం, నూతన డిపిఓభవనం నిర్మాణం, ప్రారంభోత్సవం, రాష్ట్రపండుగలవేడుకలు, పోలీసు సిబ్బంది,వారికుటుంబాలకు మెగా మెడికల్ క్యాంపు, జిల్లాలోని యువతకు అండగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఎస్పీ వెల్లడించారు. భరోసా సెంటర్ ఏర్పాటు తో పాటు భరోసా కేంద్రానికి నూతన భవన నిర్మాణానికి స్థల సేకరణ, మతపరమైన పండుగలను శాంతియుత వాతావరణంలో నిర్వహించడం జిల్లా పోలీసు డిపార్ట్మెంట్ ప్రత్యేకత అని తెలిపారు. గోదావరి నది ఒడ్డున వరద ప్రభావిత ప్రాంతాల్లో వరద సహాయక చర్యల్లో జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ తనదైన పాత్ర పోషించిందన్నారు. సమర్థవంతంగా, చురుకైన, తెలివైన పోలీసింగ్ ని అమలు చేయడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చెప్పుకున్నారు. అందరినీ కలుపుకొని ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకుని తాము మీ ఇంటి వద్దే ఉన్నామని అనే ప్రధాన సందేశాన్ని ప్రతి పౌరునికి చేరవేయాలని జగిత్యాల పోలీస్ కోరుకుంటున్నట్లు తెలిపారు.

## ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం



**తొలి అక్షరం/జగిత్యాల, డిసెంబర్ 26:** జగిత్యాల జిల్లా కేంద్రంలోని గడియారం ప్రాంతంలోసిపిఐ శతజయంతి ఉత్సవాలను ఆ పార్టీ నాయకులుగురువారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ జెండానునాయకులుఆవిష్కరించారు. బడుగు, బలహీనవర్గాల కోసం, కార్మిక, కర్షకుల సంక్షేమం కోసంసిపిఐ ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుందనివారు నినాదించారు. సిపిఐ సాధించిన విజయాలనునాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐజిల్లా నాయకులు వెన్న సురేశ్, వెన్నమహేశ్, రాజు,భాగమ్మ పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి ప్రతిష్ట

**తొలి అక్షరం/రామడుగు,డిసెంబర్26:** రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి పున ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా రోటి గూడెం శ్రీ శ్రీ శ్రీ శ్రీ హరి మౌన స్వామి ఆధ్వర్యంలో పున ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది.. గ్రామస్తులు మహిళలు యువకులు ఉదయము నుండే జైశ్రీరామ్ జై హనుమాన్ అంటూ భక్తి పాటలు పాడుతూ భక్తి పారవశ్యంతో తన్మయత్వం పొందారు. అనంతరం భక్తులు హనుమాన్ విగ్రహానికి దండలు వేసిఘనంగా పూజలు చేశారు. చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవి శంకర్ హాజరైఆలయంలోపూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ



కమిటీ సభ్యులు నేచర్ యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శాలువాకప్పిఘనంగాసన్మానించారు.నేచర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కాసారపు పర్శరాములు ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీకాంత్ గౌడ్ మాజీ ఉప సర్పంచ్ ఎడవెల్లి మధుసూదన్ రెడ్డి పూడూరి మల్లేశం మచ్చ గంగయ్య రాజు ఆనందం దాసరి అనిల్ రేణిగుంట అశోక్ లింగంపల్లి రవి రాజు రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఫిష్ వెంకట్

**తొలి అక్షరం/జగిత్యాల,డిసెంబర్ 26 :** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రంలోని ప్రసిద్ధిపుణ్యక్షేత్రమైన శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిఆలయాన్ని గురువారం సిని నటుడు ఫిష్ వెంకట్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయఅర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలుఅందజేశారు. దర్శనం అనంతరం ఫిష్ వెంకట్తో అభిమానులు ఫోటోలు దిగారు. అయితే ఫిష్ వెంకట్అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది.

